విశాలాంధ్ర కృష్ణా జిల్లా

సీపీఐ జాతీయ మహాసభల స్ఫూర్తితో
ఉద్యమాలను ఉధృతం చేద్దాం

సీపీఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-గూడూరు: సీపీఐ జాతీయ మహాసభల సందర్భంగా లక్షలాది మందితో జరిగిన మహా ప్రదర్శన బహిరంగ సభలతో పాటు నాలుగు రోజులు అత్యంత జయప్రదంగా జరిగిన ప్రతినిధుల సభ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై సాగించే ఉద్యమాల పరిష్కారమే అంతిమ లక్ష్యంగా మరింత ఉధృతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. పోలవరం గ్రామంలో శుక్రవారం సీపీఐ పెడన, గూడూరు మండలాల సంయుక్త సమావేశం శుక్రవారం పిచ్చుక సోమేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సీపీఐ 24వ జాతీయ మహాసభలను జయప్రదం చేసినందుకు అధిక సంఖ్యలో ప్రజలు విజయవాడకు తరలివచ్చి ప్రదర్శన, బహిరంగ సభల్లో పాల్గొనటం అభినందనీయం ఆదర్శం అన్నారు. టిడ్కో గృహాలకు గత ప్రభుత్వం లబ్ధిదారుల పేరుపై బ్యాంకుల నుండి రుణంగా తీసుకున్న రూ.2 లక్షల రుణాన్ని రద్దు చేస్తామన్న వైఎస్ జగన్ ఎన్నికల వాగ్దానం నిలబెట్టుకోవాలన్నారు. వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 సంవత్సరాలు దాటినా ఇంత వరకు ఎన్నికల హామీని అమలు చేయలేదని విమర్శించారు. రూ.2 లక్షల రుణాన్ని రద్దుచేసి జగన్ ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, టిడ్కో గృహాలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి గృహాలకు లబ్ధిదారులకు వెంటనే స్వాధీనం చేయాలని అన్నారు. జగనన్న కాలనీలలో లబ్ధిదారులకు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, అర్బన్ ప్రాంతాలలో రెండు సెంట్లు స్థలం కేటాయించి, లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే రూ.1.80 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. నివాసయోగ్యంగాలేని కాలనీలకు ప్రభుత్వం వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని నార్ల కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు, పెడన మండల కార్యదర్శి కొండయ్య, గూడూరు మండల కార్యదర్శి యక్కల. పీతాంబరధరరావు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

విశాలాంధ్ర-గూడూరు: ప్రతి ఇంటి సంక్షేమం కోసం ప్రతి నిత్యం శ్రమిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. గూడూరు మండలం, సచివాలయ పరిధిలోని కల్పటం, లేళ్ళ గరువు గ్రామాల్లో శుక్రవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తూ సీఎం జగన్మోహన్‌రెడ్డి సంతకంతో కూడిన కరపత్రాన్ని లబ్ధిదారులకు అందించారు. మంత్రి ఇంటింటిని సందర్శిస్తూ గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపిపి సంగా మధుసూదన రావు, గూడూరు జెడ్పిటీసి వేముల సురేష్ వెంకట రంగబాబు, కల్పటం, లేళ్లగరువుల సర్పంచులు ఐనాల శ్రీనివాసరావు, నరహరిశెట్టి మానస, గూడూరు మండల వైసీపీ తలుపుల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మంటాడ అభివృద్ధే మా ధ్యేయం : ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్రంలో రహదారులు అభివృద్ధికి సీఎం జగన్ కోట్లు కేటాయిస్తున్నారని ఎంపీ వి.బాలశౌరి తెలిపారు. శుక్రవారం మంటాడలోని రెడ్డిపాలెం ఇందిరమ్మ కాలనీ లోని రహదారులను ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్‌తో కలసి పరిశీలించారు. ఎమ్మెల్యే కైలే కోరిక మేరకు రూ.20 లక్షలు కేటాయించామని, నాబార్డ్ నిధుల ద్వారా మంటాడలోని ఇందిరమ్మ కాలనీ రెడ్డిపాలెంలోని అంతర్గత రహదారులు అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నందమూరి వీరమ్మ ఎంపీటీసీ మేరుగ శ్రీలక్ష్మి ఎంపీపీ కాసాని వేద సుప్రజా వైస్ ఎంపీపీ కొడమంచలి మహేష్ యేనుగు మస్తానావు కే. కోటేశ్వరరావు కంభపు రాంబాబు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ప్రారంభమైన ఎఫ్ఏ-2 పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 6 వరకు జరిగే ఎఫ్.ఏ-2 పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఎంఈఓ ఎస్.శివశంకరరావు పర్యవేక్షణలో 1 నుంచి 10వ తరగతి వరకు 5 వేలమంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షలు 1 నుంచి 5 ఐదవ తరగతి వరకు ఈనెల 5వ తారీఖు వరకు,6 నుంచి 10 వ తరగతి వరకు ఈనెల 6వతారీకు వరకు జరుగుతాయని ఎంఈఓ తెలిపారు. తెలుగు, లెక్కలు పరీక్షలలో పెదపూడి యూపీ పాఠశాలలో 142 మంది విద్యార్థులు హాజరైనారని హెచ్‌ఎం తెలిపారు.

బస్సులో ప్రయాణం చేస్తే బహుమతులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఆర్టీసీ అవనిగడ డిపో ఆధ్వర్యంలో అవనిగడ్డ-గుడివాడ, అవనిగడ్డ-మచిలీపట్నం రూట్లలో నడపబడుతున్న బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు గిఫ్ట్ స్కీమ్ ద్వారా బహుమతులు ఏర్పాటు చేశారు. ఈ స్కీంలో భాగంగా నవంబర్ 16 నుండి 30వ తేది వరకు గిఫ్ట్ బాక్స్‌ల ద్వారా వచ్చిన ప్రయాణికుల టికెట్లనుండి శుక్రవారం బస్‌స్టేషన్‌లో డిపో మేనేజర్ కె హనుమంతరావు ఆధ్వర్యంలో ప్రయాణికుల చేత టికెట్లను డ్రా తీయించారు. ఈ డ్రాలో మచిలీపట్నం రూట్, గుడివాడ రూట్‌లలో ఇద్దరికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిపో సూపర్‌వైజర్, ఆర్టీసి సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

జాహ్నవికి ఎమ్మెల్యే వంశీ పునర్జన్మ

విశాలాంధ్ర-గన్నవరం : ఉంగుటూరు మండలం మానికొండకి చెందిన 13 ఏళ్ల కృష్ణంశెట్టి జాహ్నవి ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో విజయవాడ లోని కానూరులోని టాప్ స్టార్ హాస్పిటల్‌లో చేరారు. ఆమె ఊపిరితిత్తులలో 95% గట్టిపడి వెంటిలేటర్‌పై ఉంచారు. అడ్మిషన్ సమయానికి ఆమె మనుగడ పరిస్థితి 5% కంటే తక్కువగా ఉంది. తల్లిదండ్రులు పాప ఆరోగ్య పరిస్థితిని గురించి గ్రామ వైసీపీ ఇంచార్జి గోగినేని వెంకటేశ్వరరావు తెలిపారు. ఎమ్మెల్యే వంశీ మోహన్ దృష్టికితీసుకువెళ్లగా బాలిక ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను వాకబు చేశారు. వైద్యానికి అయ్యే ఖర్చు తానే భరిస్తానని మంచి వైద్యం విషయంలో ఏటువంటి రాజీపడవద్దని త్వరగా వైద్యసేవలు చేయాలని ఆసుపత్రికి యాజమాన్యానికి ఫోను చేసి చెప్పారు. అంతటితో ఆగిపోకుండా ఎమ్మెల్యే వంశీ ప్రత్యేక రోజూ హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌ని ఫోన్‌చేసి పాప ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు. టాప్ స్టార్ హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్, డాక్టర్లు వ్యక్తిగతంగా జాహ్నవి కేసును ఛాలెంజ్‌గా తీసుకుని ఆమె కోలుకోవడానికి తీవ్రంగా శ్రమించి, చిన్నారి ప్రాణాలతో బయటపడే విధంగా కృషి చేశారని, టాప్‌స్టార్ హాస్పిటల్ ఎండి తాతినేని శ్రీనివాస్, డాక్టర్ రామ్‌కుమార్ తెలిపారు.

పెదసనగల్లు కుంతీదేవి మందిరానికి ఎమ్మెల్యే రూ. లక్ష విరాళం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని పెదసనగల్లు దళితవాడలో నిర్మించే కుంతీదేవి మందిర నిర్మాణానికి ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ రూ.1 లక్ష విరాళంగా ఇచ్చారు. ఆ గ్రామంలో జరిగిన కుంతీదేవి సంబరాల వేడుకలలో పాల్గొని పూజా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ నేతలు పాల్గొన్నారు.

సీసీ రోడ్లను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని ఎల్లమర్రు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదుపు తరగతి గదులు నిర్మాణానికి శంకుస్థాపన, వెంట్ర ప్రగడలో ఇంటింటికి వాటర్ పైప్లైన్ ఏర్పాటుకు శంకుస్థాపన, సోమవరప్పాడు గ్రామంలో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఎంపీ వల్లభనేని బాలశౌరి, పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌లు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

సీనియర్ ప్రాతికేయుడికి రావి పరామర్శ

విశాలాంధ్ర-గుడివాడ : సుమారు 4 దశ్దాలుగా ఏపీయూడబ్ల్యూజే సభ్యులుగా ఉన్న సీనియర్ జర్నలిస్టు కోమరవోలు లక్ష్మణరావు వారం రోజులుగా అనారోగ్యంతో విజయవాడలో చికిత్స పొంది డిచ్చార్జి అయిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పరామర్శించారు. శుక్రవారం స్థానిక లక్ష్మీనగర్‌కాలనీలో కోమరవోలు లక్ష్మణారావు స్వగృహానికి అయన అరోగ్య పరిస్థితిపై రావి అరా తీసి ధైర్యం చేప్పారు. ఈ సందర్భంగా లక్ష్మణారావు కుటుంబ సభ్యులతో రావి మాట్లాడి లక్ష్మణారావు అరోగ్యసమస్య వస్తే తన దృష్టికి తీసుకురావలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మళ్ళపూడి రమేష్, ఎపియుడబ్లూఎజే నాయకులు చాట్రగడ్డ విజయ్‌ప్రసాద్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గూడపాటి రాజు, కార్యదర్శి మమ్మద్ జెబివుల్లా, జిల్లా నాయకులు పాత శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరావు మృతి తీరని లోటు

విశాలాంధ్ర-అవనిగడ్డ : విశ్రాంత ఉపాధ్యాయులు తోట వెంకటేశ్వరావు అకాల మృతి ఉపాధ్యాయ లోకానికి తీరని లోటు అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. 2వ వార్డులో నివాసం ఉంటున్న తోట వెంకటేశ్వరావు గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా శుక్రవారం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ వెంకటేశ్వరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉపాధ్యాయులు, తదితరులు నివాళ్ళులు అర్పించారు.

పేర్ని నానికి యాదవుల ధన్యవాదాలు

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : ఎంతో విశిష్టత గల కొజ్జిల్లపేటలో వేంచేసియున్న నాగేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ పదవిని మన యాదవ సంఘ సభ్యులు అయిన రాగం ధర్మరాజు కి ఇచ్చినందుకు బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం తరపున మాజీ మంత్రి, బందరు ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) కి హృదయపూర్వక ధన్యవాదాలు అని బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘం అధ్యక్షులు పల్లపోతు చినబాబు, కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారిని, వారి కుటుంబ సభ్యులను ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ల జీవించాలని ఆ దేవాది దేవుడు శ్రీకృష్ణ భగవానుడు ని ప్రార్థిస్తున్నామన్నారు.

విలేకరులు కావలెను

కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ఈ క్రింది ప్రాంతాల్లో విలేకరులుగా పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. కనీస విద్యార్హత ఇంటర్. స్థానిక పరిస్థితులపై కనీసం అవగాహన కలిగి ఉండాలి.. తెలుగుభాషలో ప్రావీణ్యం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, ఉంగుటూరు, నందివాడ, పెడన, కోడూరు, పామర్రు, తోట్లవల్లూరు, విజయవాడ నగరంలో విజయవాడ రూరల్, భవానీపురం, కొత్త ప్రభుత్వాసుపత్రి, ఆటోనగర్, గవర్నర్‌పేట, సింగ్‌నగర్.

సంప్రదించండి..

విశాలాంధ్ర దినపత్రిక
విశాలాంధ్ర ప్రధాన కార్యాలయం
చంద్రంబిల్డింగ్స్, చుట్టుగుంట, విజయవాడ - 520004
ఫోన్ : 8886782790 e-mail : visalvja@gmail.com

కొడాలి నాని మున్సిపల్ ఎన్నికలు పెట్టు : రావి

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ మంత్రి కొడాలి నాని గుడివాడలో మున్సిపల్ ఎన్నికలు పెట్టాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం 7వ వార్డు కొత్తపేటలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని టిడిపి వార్డు పెద్దలు ఏడుకొండలు, అర్వేపల్లి పాండుల అధ్వర్యంలో నిర్వహించి వార్డు సమస్యలను రావి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సాయి, టిడిపి పట్టణాధ్యక్షులు దింట్యాల రాంబాబు, నాయకులు గోవాడ శివా, గొకవరపు సునీల్, మళ్ళపూడి రమేష్, కంచర్ల సుధాకర్, అల్లాడ శ్రీను పాల్గొన్నారు.

5, 6 తేదీలలో అంగలూరు డైట్‌లో కళాఉత్సవ్

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: అంగలూరులోని ఉపాధ్యాయ శిక్షణా కేంద్రం (డైట్)లో ఈ నెల 5,6 తేదీలలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్‌పోటీలు ఉంటాయని, ప్రిన్సిపాల్ కె.లక్ష్మీనారాయణ శుక్రవారం చెప్పారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, ఇంటర్ మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనేందుకు అర్హులని ఆయన తెలిపారు. కళాశాల ఉపన్యాసకులు ఎస్.జయశ్రీ, డి.నగేష్‌ను సంప్రదించాలని లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేసారు.

మిగుల భూములకోసం బాలభాస్కరరావు పోరాటం
బాల భాస్కరరావు శత జయంతిలో నార్ల వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-గూడూరు: సీపీఐ కృష్ణాజిల్లా కార్యదర్శిగా బాల భాస్కర్‌రావు పనిచేస్తూ చల్లపల్లి మిగులు భూముల పోరాటంలో అలుపెరగని పోరాటం చేశారని, భూస్వాముల గుండాల దాడికి బలయ్యారని, రాష్ట్ర సమైక్యతకు జిల్లాలో పార్టీ ప్రజాసంఘాల కార్యకర్తలను సమైక్య పరచటంలో జిల్లాలో బంజర్ల, మిగులు, భూములు పేదలకు దక్కేందుకు అనేక పోరాటాల్లో ప్రజాసంఘాల నిర్మాణంలో విశేష కృషి చేశారని సీపీఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు అన్నారు. పోలవరం గ్రామంలో శుక్రవారం పిచ్చుక సోమేశ్వరరావు అధ్యక్షతన సీపీఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన కామ్రేడ్ అమరజీవి మాలింపాటి బాల భాస్కర రావు శతజయంతి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర చేనేత సంఘం అధ్యక్షులు కట్టా హేమ సుందరరావు మాలెంపాటి బాల భాస్కరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, బాలభాస్కరరావు శత జయంతి సందర్భంగా నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వ్యవసాయ సంస్కరణలపై రైతులు వ్యవసాయ కార్మికులు అనేక పోరాటాలతో సాధించుకున్న హక్కులు కాలరాస్తున్నారు. ఈ సమయంలో బాల భాస్కరరావు వంటి అమరజీవుల త్యాగాలను వారు చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కట్టా హేమసుందరరావు మాట్లాడుతూ కామ్రేడ్ అమరజీవి బాలభాస్కరరావు కృష్ణా జిల్లా కార్యదర్శిగా ప్రజా సంఘాల కార్యకర్తలను సమైక్య పరచటంలో ప్రజా సంఘాల నిర్మాణంలో విశేష కృషి చేశారని, అప్పుడు ఆయన జ్ఞాపకార్థం సీపీఐ నాయకులు చేనేత సంఘ అధ్యక్షులు మెట్ల వీరయ్య, పేరిశెట్టి మల్లికార్జున రావు, యక్కల పుణ్యకోటేశ్వరరావు, బి కోటయ్య, ఉక్కెం తాతయ్య, వెంకట శివయ్య మరికొందరు చేనేత నాయకులు కలిసి కప్పలదొడ్డి గ్రామంలో ఆయన నామకరణంతో 1974లో చేనేత సంఘాన్ని స్థాపించారని అన్నారు. మాలింపాటి బాలభాస్కరరావు స్మరించు కుంటూ సీపీఐ కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి టి తాతయ్య, సీపీఐ బందరు నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్స్, మండల కార్యదర్శి యక్కల పీతాంబరధరరావు, కొండయ్య, పెడన, గూడూరు స్థానిక నాయకులు, చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

వరిపైరులో సుస్థిరమైన సాగుపై పరిశోధనలు

విశాలాంధ్ర-కృత్తివెన్ను : వరిసాగులో సుస్థిరమైన సాగు పద్ధతుల ద్వారా తక్కునీటితో వరిపంట పండించే విధంగా లక్ష్మీపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు చేస్తున్న పరిశోధలపై శుక్రవారం రైతు భరోసా కేంద్రంలో స్థానిక రైతులతో విద్యార్థులు అవగాహన సదస్సు నిర్వహించారు. తక్కువ నీటిని వరిపోలంలో ఎక్కువ రోజులు నిల్వ ఉంచడం ద్వారా వరిపైరు దిగుబడులు సాధించే లక్ష్యంతో పరిశోధనలు చేసినట్లు 9 వ తరగతి చదువుచున్న టీం లీడర్ శీతాల కావ్య, కె రమాదేవి రైతులకు వివరించారు. పంటచేనులో వరిపైరుకు నీరు అందించిన తరువాత నీరు భూమిలోకి ఇంకిపోకుండా ఎక్కురోజులు నీల్వ ఉండే విధంగా పరిశోధనలు చేసినట్లు విద్యార్థులు రైతులకు వివరించారు. నీటి కొరత సమయంలో వరిచేనుకు అదించిన నీరు ఎక్కురోజులపాటు నేలపై నీల్వ ఉంటే వరిపైరుకు మేలు జరగుతుందని తమ ఆలోచన అని విద్యార్థులు వివరించారు. ఈ పద్ధతి మూలంగా నేల స్వభావం మారి నేలలో నాణ్యత పెరగటమే కాకుండా నీటి యాజమాన్యంలో ఖచితత్వాన్ని సాధించవచ్చునని భావిస్తున్నట్లు వారు రైతులకు వివరించారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు బి సురేష్‌కుమార్ సారధ్యంలో విద్యార్థులు ఈ పరిశోధనలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులగం సుబ్రమణ్యం, వ్యవసాధికారి భుక్తానాయక్‌తో పాటు స్థానిక రైతులు శీతాల తాతాజీ, చౌదుల లక్షణరావు, కేతినేని ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారణమైన ప్రిన్సిపల్‌ను తొలగించాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-చల్లపల్లి : మచిలీపట్నంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో పనిచేసే స్టాఫ్ నర్స్ ఆత్మహత్యాయత్నానికి కారణమైన ఆ పాఠశాల ప్రిన్సిపాల్‌ను విధులనుంచి తొలగించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులేసు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన చల్లపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ స్లీపింగ్ టాబ్లెట్స్ మింగి ఆత్మహత్యాయత్నం చేసిందని దానికి కారణమైన ప్రిన్సిపాల్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలల క్రితం కాంట్రాక్ట్ పద్ధతిలో స్టాఫ్ నర్స్‌గా చేరిన బాధితురాలు విధుల నుంచి తప్పుకోవాలని ప్రిన్సిపల్ ఒత్తిడి తీసుకొస్తున్నారని, అదేమని ప్రశ్నిస్తే ఒక మహిళ స్టాఫ్‌నర్స్‌గా ఉండేదని ఆమె తిరిగీ ఇక్కడికి వస్తుంది, కాబట్టి నువ్వు మానేయ్యాలని వేధించడంతో ఆమె పాఠశాలలో ఉండగా స్లీపింగ్ మాత్రలు తీసుకొని ఆత్మహత్యకి పాల్పడిందన్నారు. ఈ విధంగా ఆడపిల్లలు, మహిళలపైన మానసిక, శారీరక వేధింపులకు గురిచేసే వారిని విధుల నుంచి తొలగించి, కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగ దుర్గారావు, సాకేత్, శివ, ప్రదీప్‌కుమార్, హరీష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెడన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ప్రసాద్



విశాలాంధ్ర-పెడన: పెడన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మోదుగుమూడి ప్రసాద్ నియమితులయ్యారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లాం తాంతియా కుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండల పరిధిలోని ఎస్సీపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ 30 ఏళ్లుగా కాంగ్రెస్‌పార్టీలో క్రియాశీల కార్యకర్తగా కొనసాగుతున్నారు. ఆ పార్టీ నాయకులు సుధాకరరావు, ఆకురాతి జనార్ధన్‌రావు, యక్కల నాగేశ్వరరావు, చౌడవరపు అప్పారావు, ఇల్లూరి లీలాకృష్ణ, కొల్లూరి నాగభూషణం, హర్షం ప్రకటించారు.

నేడు కేబీసీసీబీ భవనం ప్రారంభం

విశాలాంధ్ర- కంచికచర్ల : కంచికచర్ల కేడీసిసి బ్యాంక్‌పై నిర్మించిన భవనానికి శనివారం ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని డీసీఎంఎస్ డైరెక్టర్ బండి జానకి రామయ్య తెలిపారు. కంచికచర్ల సొసైటీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, కేడిసిసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, హాజరు కానున్నరని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయవంతం చేయాలని కాలవ వెంకటేశ్వరరావు, బండి జానకి రామయ్యలు విజ్ఞప్తి చేశారు.

ఖేలో ఇండియా యూత్ క్రీడలకు సాయి

విశాలాంధ్ర-నందిగామ: ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కు నందిగామ పట్టణానికి చెందిన మోహన్ సాయి ఎంపికైన సందర్భంగా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ అభినందించారు. నందిగామ పట్టణం రెండో వార్డుకు చెందిన పుష్పాల మోహన్ సాయి గతంలో కూడా సౌత్ జోన్ నేషనల్స్ లో రన్నింగ్ విభాగానికి సంబంధించి గోల్డ్ మెడల్ , జూనియర్ నేషనల్స్‌లో ఆరవ స్థానంలో, డిస్టిక్ జూనియర్స్ అథ్లెటిక్స్ లో రన్నింగ్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచాడు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కు ఎంపికైన మోహన్ సాయిని ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ వైసీపీ కార్యాలయంలో శుక్రవారం సత్కరించారు. అనంతరం మోహన్ సాయి మాట్లాడుతూ ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ తనకు ఎంతగానో సహకరించారని, ఆర్థిక సహాయం చేసి ప్రోత్సహించారని తెలిపాడు.

కబడ్డీ పోటీల్లో తిరువూరుకు తృతీయ స్థానం

విశాలాంధ్ర-తిరువూరు: ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో గురువారం విజయవాడ లో జరిగిన జగనన్న క్రీడా సంబరాల్లో తిరువూరు నియోజకవర్గ కబడ్డీ జట్టు మూడో స్థానం సాధించింది. జిల్లాలోని పలు నియోజకవర్గాల నుంచి వచ్చిన జట్టులతో తలబడిన తిరువూరు జట్టు తృతీయ స్థానం సాధించినందుకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ ప్రభాకర్ రెడ్డి నగదు బహుమతి, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ జట్టుకు తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని దుర్గాభవాని కెప్టెన్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, హసీమ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే రక్షణ నిధి

విశాలాంధ్ర-ఏ కొండూరు : పేద విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేం దుకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కంకణం కట్టుకున్నారని అందువల్లే నాడు నేడు కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు కావాల్సిన అన్ని వసతులను కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు. ఏ కొండూరులోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో శుక్రవారం నాడు నేడు కార్యక్రమం ద్వారా మంజూరైన రూ.52 లక్షలతో నిర్మించనున్న అదనపు గదులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ నాడు నేడు మొదటి విడతలో రెండో విడతలో మరికొన్ని పాఠశాలలో పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు కృషి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఏదు పిలవలేదంట ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేంపాటి రజిని పాలెం ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు జడ్పిటీసి భూక్య గన్యా పాలెం ఆంజనేయులు నరెడ్ల వీరారెడ్డి ఎంపీడీవో నాగేశ్వరరావు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

V.V. INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES
Seshadri Rao Knowledge Village, GUDLAVALLERU - 521356 , Krishna Dist., A.P.
Ph. 08674-274649, 9542894455, www.vvipsgudlavalleru.ac.in

APPGECET-2022 SPOT ADMISSION

Spot admissions will be conducted for the not reported candidates as per APSCHE Guidelines. Interested candidates shall contact the college office along with all original certificates and prescribed tuition fee of Rs. 50,000/- for M.Pharm. Courses (Ph.Ceutics & Ph. Analysis) along with Application Processing Fee on 05-12-2022 at 09.00 AM. The admissions made at this institute is provisional and subjected to ratification by the Convener, APPGECET-2022 (Admissions).

VVIPS/Advt.01/2022, dt. 01-12-2022. Secretary & Correspondent

వృత్తి విద్య కోర్సుల్లో విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండల పరిషత్ కార్య లయంలో ఎంపీడీవో వైపి రెడ్డి సమక్షంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గంపలగూడెం ద్వితీయ సంవత్సరం వృత్తి విద్యల కోర్సుల 14 మంది ఉద్యోగ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 1- 12- 20 22 నుండి 31- 12- 20 22 వరకు నెలరోజులపాటు కార్యాలయ నిర్వహణలో శిక్షణ పొందుటకు జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్య ఉపాధ్యాయులు వి ఎస్ పవన్ కుమార్, ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రామ్‌కీలో పోలీసు ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-మచిలీపట్నం: పోలీస్ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న యువతీ, యువకులకు ఉచితంగా శిక్షణ అందించనున్నట్లు ప్రముఖ సేవా సంస్థ రామ్‌కీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎం.వి.రామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్ వారి సాంకేతిక సహకారంతో కానిస్టేబుల్స్, సబ్ ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న యువతకు విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మాచర్ల, బాపట్ల, కర్నూలు, మచిలీపట్నం, చల్లపల్లి, ఒంగోలు, విశాఖపట్నం, తిరుపతి కేంద్రాల్లో ఈనెల 10న ఉదయం 9.30గంటలకు ఉచిత శిక్షణకు అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత పరీక్షకు సంబంధించి ఈనెల 1వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అందులో ఉత్తీర్ణత సాధించిన 300మంది యువతీ యువకులకు గుంటూరు జిల్లా పెదపరిమిలోని రామ్‌కీ ఫౌండేషన్ నైపుణ్య శిక్షణ కేంద్రంలో శిక్షణ, వసతి, భోజనం, స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. మరో 500 మంది యువతకు ఆన్‌లైన్ ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ప్రతి ఆదివారం మాక్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. 10వ తేదీన అర్హత పరీక్ష అనంతరం రెండురోజుల్లో ఫలితాలు విడుదల చేస్తామన్నారు. అర్హత సాధించిన యువతకు ప్రిలిమనరీ పరీక్షతో పాటు ఫిజికల్ టెస్ట్, మెయిన్ పరీక్ష వరకు ఉచితంగా శిక్షణ ఉంటుందన్నారు. అర్హత పరీక్షకు పేర్లు నమోదు చేసుకోవటానికి పూర్తి సమాచారం కోసం రామ్‌కీ ఫౌండేషన్ వెబ్‌సైట్‌ని వీక్షించాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9390502357లో సంప్రదించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు మంగళాపురం విద్యార్థులు

విశాలాంధ్ర-చల్లపల్లి : శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చల్లపల్లి మండలం మంగళాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికై సత్తాచాటారు. కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో మంగళాపురం విద్యార్థులు సత్తాను చాటి జిల్లాస్థాయిలో విజేతలుగా నిలవటంతోపాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ - 17 విభాగంలో పరిశె అఖిల కృష్ణశ్రీ, గుర్రం రమ్య, అండర్ -14 విభాగంలో కుందుర్తి ఉమా నవ్యలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సాఫ్ట్ బాల్ అండర్ -17 విభాగంలో గుర్రం కార్తీక్, మట్టా జస్వంత్, అండర్ -14 విభాగంలో లీలా నాగసుబ్రహ్మణ్యంలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి పోటీల్లో అండర్ -17 విభాగంలో డిస్కస్ త్రోలో పరిశె అఖిల కృష్ణశ్రీ ప్రథమస్థానంలో, పేరం వెంకట స్వాతి ద్వితీయస్థానంలో నిలిచారు. షాట్ ఫుట్ లో పరిశె అఖిల కృష్ణశ్రీ ప్రథమస్థానంలో, మిట్టా నికిత తృతీయస్థానంలో నిలిచారు. హేమర్ త్రోలో గుర్రం రమ్య ప్రథమ స్థానం. నాగులపాటి పూజిత ద్వితీయ స్థానంలో నిలువగా, జావెలిన్ త్రోలో బొమ్ము జ్యోతిసాయి ద్వితీయస్థానంలో నిలిచింది. అండర్ -14లో కుందుర్తి ఉమానవ్య డిస్కస్ త్రోలో ప్రథస్థానంలో, కోమటి శ్రావ్య షాట్ ఫుట్ లో ప్రథమస్థానం, కోమటి రామలక్ష్మి ద్వితీయ స్థానం సాధించారు. విజేతలను పాఠశాల హెచ్‌ఎం వి.ప్రభాకర్, పీఈటీ కె.ఫణీంద్ర, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

జిల్లాస్థాయి షాట్ ఫుట్ పోటీలకు విద్యార్థి అఖిల్ దీప్

విశాలాంధ్ర-కూచిపూడి : జిల్లా స్కూల్ గేమ్స్ పోటీలకు మొవ్వ మండవ కనకయ్య జెడ్పీ హైస్కూల్ పదవ తరగతివిద్యార్థి ఉడుముల అఖిల్.దీప్ ఎంపికయ్యాడు. జిల్లా స్థాయిలో అండర్ 17 విభాగంలో నిర్వహించేషాట్ ఫుట్ పోటీలలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయుడు ఎన్. వెంకట శ్రీధర్ శుక్రవారం విలేకరులకు తెలిపారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు పమిడిముక్కల విద్యార్థులు

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు పమిడిముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 19 మంది విద్యార్థులు ఎన్నికైనట్లు హెచ్‌ఎం వి.కేశవ నారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 14 ఏళ్లలోపు బాలురు ఐదుగురు బాలికలు నలుగురు 17 ఏళ్లలోపు బాలురు ముగ్గురు బాలికలు ఏడుగురు హాకీలో రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లినట్లు తెలిపారు. హాకీ ఆటలో తర్ఫీదు ఇచ్చిన వ్యాయమపాధ్యాయుడు ఇ.వి. నారాయణ ని ఎంపీపీ కాసాని వేద సుప్రజ పాఠశాల కమిటీ చైర్మన్ కనకదుర్గ భవాని ఉపాధ్యాయులు అభినందించారు.

కబడ్డీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 3వ స్థానం

విశాలాంధ్ర-అవనిగడ్డ : గతనెల 30వ తేదిన కృష్ణావిశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజీ యట్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన కబాడీ పోటీలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు 3వ స్థానం సాధించారు. మైలవరం డిగ్రీ కళాశాలల్లో జరిగిన ఈ పోటీలలో డిగ్రీ కళాశాల్లో ఫైనల్ బియస్‌సి డాటా సైన్సు విద్యార్థి పి కొండలరావు సౌత్ జోన్‌కు ఎంపిక అవ్వడం జరిగిందని ప్రిన్సిపాల్ డా॥ డి ఉమారాణి శుక్రవారం తెలిపారు.

అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు జీఈసీ విద్యార్థులు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: దక్షిణ భారత అంతర్ విశ్వ విద్యాలయాల కబడ్డీ పోటీలకు స్థానిక ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్ శుక్రవారం చెప్పారు. కబడ్డీ పురుషుల విభాగంలో ఆర్. యువరాజ్, ఎమ్.దినేష్, మహిళల కబడ్డీలో కె. అనిత, ఎమ్.నిషి, ఆర్.వసుధ, బాస్కెట్ బాల్‌లో ఎమ్.దుర్గాంజలి, జి. సంధ్య, పి.మాధురి ఎంపికయ్యారన్నారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ పి.కోదండ రామారావు, ఎమ్.ఆర్.సి.హెచ్. శాస్త్రి, పి.డి. మత్తి శివశంకర్ అభినందించినట్లు ప్రసాద్ వెల్లడించారు.

పునాదులు దాటని జగనన్న కాలనీలు

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-మైలవరం : ఒక్కొక్క ఇంటిని నిర్మించుకోవటానికి ప్రభుత్వం వారు ఇచ్చే రూ.1.80 లక్షలు పునాదులకే చాలక జగనన్న కాలనీ నిర్మాణం పురిటినొప్పులతోనే సతమతవుతుందని సీపీఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని జి.కొండూరు మండలం కవులూరు గ్రామంలో 260 ప్లాట్స్‌తో ఉన్న జగనన్న లే అవుట్ గల ప్రాంతాల్లో సీపీఐ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్నీడు యలమందరావు,సీపీఐ నియోజకవర్గ నాయకులు కన్నా వెంకటేశ్వరరావు, సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి బొర్రా వెంకటసుబ్బారావు , స్థానిక సీపీఐ నాయకులు కోయసుబ్బారావు, గ్రామ పెద్దలు చెరుకూరి శ్రీనివాసరావు, షేక్ మౌలాలి ,గొడవర్తి రాజు తదితరులతో కూడిన బృందం శుక్రవారం పర్యటించారు. అక్కడికి పరిస్థితులను పరిశీలించటంతో పాటు లబ్దిదారులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ విలేకర్లతో జగనన్న కాలనీలో కొన్ని ప్లాట్లు 6,7 అడుగుల ఎత్తులో ఉండి జమ్ము గడ్డిలో కలసిపోయాయని , కొన్ని ప్లాట్స్ భూమిలో వేసిన పిల్లర్ల రాడ్లతోనే వ్రేలాడుతున్నాయని , ఎక్కువశాతం ప్లాట్స్ పునాదుల తోనే పరిమితమైయాయని గుర్తించినట్లు చెప్పారు. ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక స్తోమత లేక లబ్దిదారులు అలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 10 మంది మాత్రమే వడ్డీలకు అప్పులు తెచ్చి 8 నుండి పది లక్షలు వరకు ఖర్చు పెట్టినా పూర్తికాక సతమతమవుతున్నారని తెలిపారు. తెచ్చిన అప్పుకు మూడు నుంచి నాలుగు లక్షలు దాకా వడ్డీ అవుతుందని లబ్దిదారులు తమ ముందు గోడువెళ్లబోసుకున్నారని వివరించారు. రూ.5 లక్షలు ఇవ్వాలి: ఒక్కో ఇంటికి ఐదు లక్షలరూపాయలు ఇస్తే లబ్దిదారులు తమ గూడు పూర్తి చేసుకోగలరని సీహెచ్ కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఐదు లక్షల రూపాయల సాధన కోసం లబ్దిదారులతో కలిసి సీపీఐ ఉద్యమానికి సన్నద్ధం అవుతుందన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఆర్టీసీ ఉద్యోగులకు అలవెన్సులను చెల్లించాలి

విశాలాంధ్ర-విజయవాడ : ఏపీపీటీడీ (ఆర్టీసీ) ఉద్యోగులకు అక్టోబర్ 1వ తేదీ నుండి ప్రభుత్వ పీఆర్సీని అమలు చేసినప్పటి నుండి (ఓటీ) డ్యూటీలకు చెల్లించాల్సిన ఓవర్ టైం అలవెన్సులు అలాగే నైట్ హాల్టు /డే ఔట్ అలవెన్సులు చెల్లించాలని ఏపీ పీటీడీ(ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా అధ్య క్షులు యస్.చక్రవర్తి, జిల్లాకార్యదర్శి వై.శ్రీనివాసరావు,జిల్లావర్కింగు ప్రెసిడెంటు ఆర్.రామకృష్ణ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ అండ్ గ్యారేజ్ సిబ్బందికి చెల్లింపులు చేయడంలేదని,అలాగే అనారోగ్యంతో ఏ ఉద్యోగి అయినా సిక్ చేస్తే జీతం కోతవిధిస్తున్నారని తెలిపారు. వీటివలన ఆర్టీసి ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు అలవెన్సు చెల్లించటంతో పాటు మరికొన్ని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్టీఆర్ జిల్లా ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణాధికారికి మెమోరాండం ఇచ్చినట్లు చెప్పారు. ఇప్పటి కైనా ప్రభుత్వం పెండింగు పెట్టిన మూడు నెలల ఓవర్ టైమ్/నైట్ అండ్ డేఔట్ అలవెన్సులు అన్నీ అరియర్సుతో సహా సంస్థ పరంగా మెనేజ్‌మెంటే సప్లమెంటరీ బిల్లు ద్వారా చెల్లింపు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఉద్యోగులలో ఉన్న అభద్రతా భావాన్ని తొలగించి ఆర్థికంగా ఆదుకోవాలని లేదంటే ఆర్టీసి కార్మికులలో ఉన్న ఆందోళన దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాల్సివస్తుందని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఈలేఖ ద్వారా తెలియజేశారు. అలాగే జిల్లా అన్ని డిపోలలో సింగిల్ క్రూ డ్యూటీలు(ఓవర్ టైమ్)డ్యూటిలు ఉన్నాయి. ఈడ్యూటీలకు ప్రభుత్వ పరంగా (ఓటీ) చెల్లించేందుకు వీలులేకపోతే వీటికి మేనేజ్‌మెంటు అయినా ఓటీ అలవెన్సులు చెల్లించాలని కోరారు. లేనియెడల సింగిల్ క్రూ డ్యూటీ(ఓటీ)లను చట్టప్రకారం ప్రస్తుతం తిరుగుతున్న డ్యూటీల మాదిరిగా 8 గంటలు సింగిల్ డ్యూటీలుగా గాని, స్పెషల్ ఆఫ్/రెస్టుఆఫ్ డ్యూటీలుగా గాని మార్పులు చేసే విధంగానైన చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

CHANGE OF NAME

I, **AYYUB KHAN** (Old Name), S/o. **NAZIR AHMED KHAN**, R/o. D.No.23/3-21, Bramarambhapuram, Krishnalanka, Vijayawada, Krishna District, A.P., Pin-520013. Have changed my name from **AYYUB KHAN** to **AYUB KHAN** (New Name). Hereafter my name is known and called as **AYUB KHAN**.

ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ది విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ప్యానెల్ అభ్యరులను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు పిలుపు నిచ్చారు. స్థానిక హనుమాన్ పేటలోని దాసరిభవన్‌లోని ఏఐటీయూసీ కార్యాలయంలో మున్సిపల్ ఎంప్లాయిస్ కోపరేటివ్ బ్యాంక్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కె.ఆర్ ఆంజనేయులు, నాయకులు ఏ.రంగనాయకులు, జక్కి జేమ్స్ మాట్లాడారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ, సీఐటీయూ, యుటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు బలపర్చినటువంటి ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లను అభ్యర్థించారు. గతంలో ఐఎన్‌టీయూసీ బలపరిచిన మినిస్టర్ ఎంప్లాయిస్ యూనియన్ పానెల్ బ్యాంకులో అనేక అవకతవకలుకు పాల్పడటంతో పాటు బ్యాంకులో ఓటర్‌గా ఉన్నటువంటి కార్మిక ఉపాధ్యాయులుకు ఏ విధమైనటువంటి బెనిఫిట్స్ ఇవ్వలేకపోయారని గుర్తు చేశారు. ఆ రోజున ఉభయ సంఘాలు ప్రోగ్రెసివ్ ఫ్రంట్‌గా ఏర్పడి వారిని ఓడించి మున్సిపల్ కో-ఆపరేటివ్ బ్యాంకులో ప్రోగ్రెసివ్ ఫ్రంట్ జెండాను ఎగరవేసిన నాటి నుంచి నేటి వరకు కూడా కార్మికులకు ఉపాధ్యాయులకు అందరికీ కూడా ఆమోద దాయకమైన పరిపాలన అందించటంతో పాటు అనేక సదుపాయాలను కార్మికుల వద్దకు చేర్చటం జరిగిందన్నారు. ఈ నెల 4వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ఫ్రంట్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ది విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ఫ్రంట్ అభ్యర్థులకు అఖండ మెజారిటీని చేకూర్చి బ్యాంకులో మరిన్ని సేవలు అందుకునే విధంగా కార్మికులు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, సానిటరీ మేస్త్రీలు, ఉపాధ్యాయ, ఉద్యోగులుతో పాటు అన్ని వర్గాలు ప్రోగ్రెసివ్ ఫ్రంట్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కళాశాలల అభివృద్ధి పనులు పూర్తి చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : నాడు-నేడు పథకం ద్వారా చేపట్టిన కళాశాలల అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. నాడు-నేడు పథకం కింద కృష్ణలంక అమరజీవి పొట్టి శ్రీరాములు జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులు శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పథకం కింద జిల్లాలో పాఠశాలలు కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. పొట్టి శ్రీరాములు జూనియర్ కళాశాలలో టాయిలెట్ల మరమ్మతులు, రక్షిత మంచినీటి సరఫరా, ఫర్నిచర్, గ్రీన్‌చెక్‌బోర్డు, భవన మరమ్మతులు ఐరన్ గ్రీల్స్ ఏర్పాటు, పెయింటింగ్, విద్యుత్ పరికరాలకు రూ.50 లక్షలు మంజూరయినట్లు తెలిపారు. జిల్లాలో తొమ్మిది ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నాడు-నేడు పథకం ద్వారా మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. అనంతరం పాఠ్యాంశాలలోని పలు అంశాలపై విద్యార్థులను ప్రశ్నలనడిగి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. పాఠ్యాంశాల్లోని ప్రతి చాప్టర్‌పై విద్యార్థులు పట్టు సాధించటంతో పాటు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. పోటీతత్వంతో విద్యార్థులు విద్యను అభ్యసించాని, ప్రస్తుత సామాజిక వర్తమాన అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఇంటర్ మీడియట్ అధికారి పి.రవికుమార్, డీఐవో సీవీ రేణుక, డీడీ రవికుమార్, డీఐఇవో సత్యనారాయణ, సమగ్ర శిక్ష అభియాన్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ పి.గంగరాజు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
వ్యవసాయ శాఖ
ప్రకటన

వ్యవసాయ శాఖ, కమీషనర్ వారి కార్యాలయం, గుంటూరు వారు తమ కార్యాలయంలో గల సుమారు 100 వివిధ కంప్యూటర్లు మరియు లాప్ టాప్‌లకు SSD డ్రైవ్ ఇన్‌స్టలేషన్, డేటా కాపీ మరియు OS చేయవలసిన అవసరం ఉన్నది మరియు డా॥ వై.ఎస్.ఆర్. యంత్ర సేవా పథకం మల్టీ కలర్ పోస్టర్స్ 180 GSM art Paper with online varnish కొలతలతో 11,700 తెలుగు పోస్టర్స్ కావలసి ఉన్నది. కావున ఆసక్తి కల వ్యక్తులు/ ఏజెన్సీలు మరియు ప్రింటర్స్ చుట్టుగుంటలోని వ్యవసాయ కమీషనర్ కార్యాలయములోని సహాయ వ్యవసాయ సంచాలకులు (మీడియా విభాగము) నందు సంప్రదించి దరఖాస్తును పొందగలరు.

సం/- వ్యవసాయ కమీషనర్, ఆంధ్రప్రదేశ్.

10 బహుజన కళామండలి రాష్ట్ర మహాసభ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బహుజన కళామండలి రాష్ట్ర మహాసభ ఈనెల 10వ తేదీన మాకినేని బసవపున్నయ్య విజ్ఞన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు అతవ ఉదయభాసద్ తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో బహుజన సంఘాల నాయకులతో కలసి పోస్టర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటే ఊపిరిగా ప్రజా చైతన్యమే నాందిగా పూలే, అంబేద్కర్, కాంన్షిరాం ఆశయాలను విజయవంతం చేయటానికి 1997లో ప్రారంభించిన బహుజన కళామండలి ఏర్పడి 25 సం.లు అయిన సందర్భంగా ఈ మహాసభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులగా ఎం.ఎన్.భూషి, డాక్టర్ కత్తి పద్మారావు,డాక్టర్ కోయి కోటేశ్వరరావు, ప్రజాకవి జయరాజు, సీనిగేయ రచయిత మాస్టార్జీ, ప్రజా గాయకులు మచ్చ దేవేంద్ర, మురళి మధు, కుంటశ్రీను వంటి ప్రముఖులు వస్తున్నారన్నారు కరపత్రం ఆవిష్కరణ పొలిమెట్ల దేవకాంతరావు తుమ్మల ఫ్రాన్సిస్, బహుజన జెఎసి అధ్యక్షులు పోతుల బాలకోటయ్య శ్వేత బడుమూరి పాల్గొన్నారు.

మండల ప్రథమస్థాన విద్యార్థినికి సన్మానం

విశాలాంధ్ర-తిరువూరు: అక్టోబర్ నెలలో జరిగిన చెన్నై దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించిన హిందీ పరీక్షలలో మునుకుళ్ళ జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి హాజరైన మండల ప్రథమ స్థానం సాధించిన బెల్లంకొండ రాణి ఉదయశ్రీ ని అభినందించారు. శుక్రవారం పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బీ వీర భద్రరావు, ప్రచారసభ ప్రథమ శ్రేణి ప్రచారక్ రేపాక రఘునందన్ బాలికను సన్మానించారు. హిందీ భాషలో పరిజ్ఞానం పెంపొందించుకోవడం ద్వారా జాతీయ స్థాయిలో ఉన్నత అవకాశాలు అందిపుచ్చుకోవచ్చునని వీర భద్రరావు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ కోర్సుల రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ : తక్కువ అడ్మిషన్ల పేరుతో డిగ్రీ కోర్సులను రద్దు చేయడాన్ని తక్షణమే విరమించుకోవాలని ఏపీఎస్‌సీహెచ్‌ఈ చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డికి ఏఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు ఆయనకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.శివారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మస్తాన్ షరీఫ్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి నాసర్ జీ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.వలరాజు తదితరులు ఉన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర-తిరువూరు: పట్టణంలోని10 వార్డు సచివాలయాలలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులను నగర పంచాయతీ అధికారులు భర్తీ చేశారు. నోటిఫికేషన్ ఆధారంగా జరిగిన ప్రక్రియలో ఎంపిక కాబడిన వాలెంటీట్లకు చైర్ పర్సన్ గత్తం కస్తూరి బాయి శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. 9వ వార్డు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో 17వ వార్డ్ వాలంటీరుగా హసీనాకు నియమకపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ వెలుగోటి విజయలక్ష్మి, వైసీపీ నాయకులు వెలుగోటి ఆదినారాయణ, 17వ వార్డ్ వైసిపి ఇంచార్జ్ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాల సభ్యులకు అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : డిసెంబర్ 25వ తేదీ నుండి ఈనెల 23వ తేదీ వరకు ఇంటర్ నేషనల్ డే ఫర్ ది ఎలిమినేషన్ అఫ్ వైలెన్స్ ఎగైనెస్ట్ ఉమెన్‌పై పొదుపు సంఘాల సభ్యులకు అవగాహనా కల్పించాలని మెప్మా మేనేజింగ్ డైరెక్టర్ అదేశాల మేరకు విజయవాడ నగర పాలక సంస్థ యూసీడీ విభాగం అధ్వర్యంలో శుక్రవారం 30వ డివిజన్ మధ్యకట్ట ప్రాంతంలోని సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్ సభ్యులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూసీడీ ప్రాజెక్టు ఆఫీసర్ కే.శకుంతల, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలెప్‌మెంట్ సర్వీసెస్, చైల్డ్ డెవలెప్‌మెంట్ ఆఫీసర్ (సీడీపీవో) మంగమ్మ పాల్గొన్నారు. ఈ విషయాలను మీ యొక్క సంఘాల సమావేశంలో సభ్యులందరికీ అవగాహనా కల్పించాల్సి ఉందన్నారు.

వేలాదిమంది విద్యార్థులకు బంగారు బాటవేసిన వైఎస్ఎమ్ ఎయిడెడ్ స్కూలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : విజయవాడలో చిట్టినగర్ ప్రాంతంలో 33 ఏళ్ల క్రితం మొగ్గ తొడిగిన వై శ్రీనివాసరావు మెమోరియల్ ఎయిడెడ్ స్కూలు నేటి వరకు వేలాదిమంది విద్యార్థులకు బంగారు బాట వేసిందని కొత్తపేట సిఐ సుబ్రహ్మణ్యం అన్నారు. 48వ డివిజనులోని వై ఎస్ ఎమ్ స్కూల్ శుక్రవారం స్థానిక విశ్వబ్రాహ్మణ కల్యాణ మండపంలో 36 వ,వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 36ఏళ్ల నుంచి అంచలంచలుగా ఎదిగి స్కూలు స్థాయికి చేరుకుందని విద్య వ్యాపారమైన నేటి పరిస్థితుల్లో పేద బడుగుల వర్గాలకు అందుబాటులో విద్యను అందించేందుకు కృషి చేస్తున్న స్కూలు నిర్వాహకులను ఆయన అభినందించారు. తొలుత కొత్తపేట సి ఐ చేతులు మీదుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ వేణుగోపాల్, కరెస్పాండెంట్ ఎస్ ఎస్ లత స్కూల్ బోధనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణ పనులు తక్షణం పూర్తి చేయాలి : జేసీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో చేపడుతున్న పలు ప్రాజెక్టులకు భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల భూ సేకరణ పనుల ప్రగతిపై స్థానిక జేసీ కార్యలయంలో శుక్రవారం జేసీ డివిజనల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, భూ సేకరణ, సర్వే అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు వాటికి సంబంధించిన భూ సేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ భూ సేకరణ అధికారులను ఆదేశించారు. భూ సేకరణలో భాగంగా పెండింగ్‌లో ఉన్న పనుల్లో సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి గ్రామం వద్ద జాతీయ రహదారులకు సంబంధించి గ్రీన్‌ఫీల్డ్ రహదారులకు భూసేకరణ పూర్తి చేయాలని, మార్కెట్ విలువ ప్రతిపాదనలు వెంటనే పంపాలని స్ట్రక్చర్ విలువలో భాగంగా ఆర్ అండ్ బీ, భూగర్భ జల, అటవీ శాఖ అధికారులు భూములకు సంబంధించిన విలువల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ అదితిసింగ్, డీఆర్‌వో కె.మోహన్‌కుమార్, జిల్లా సర్వే, భూ రికార్డు అధికారి కె.సూర్యారావు, తిరువూరు ఆర్డీవో వైవీ.ప్రసన్నలక్ష్మి, నందిగామ ఆర్‌డీవో ఏ.రవీంద్రరావు పాల్గొన్నారు.

PARVATHANENI BRAHMAYYA SIDDHARTHA COLLEGE OF ARTS & SCIENCE

VIJAYAWADA-10, Ph.(0866) 2479928, email:pbscpg@rediffmail.com

(An Autonomous College in the Jurisdiction of Krishna University & Approved by AICTE)
College with Potential for Excellence Awarded by the UGC
(Re-accredited at "Level A+" by the NAAC)

(Sponsored by: Siddhartha Academy of General & Technical Education, Vijayawada -10)

SPOT ADMISSIONS IN MBA & MCA AT 10.30 AM ON 03-12-2022

The vacant seats in 1st MBA & MCA Programmes will be filled by the College on **03-12-2022 at 10.00 AM** in the College through "Spot Admissions" as per the guidelines issued by the APSCHE. Candidates have to be present with all the original certificates, APICET-2022 Rank card, Hall Ticket and an amount of **Rs.66,000/-** for MBA & **Rs.50,000/-** for MCA towards tuition fee. In addition, processing fee is to be paid as prescribed by APSCHE. However, fee reimbursement is not applicable under this category.

Vijayawada,
Date: 02-12-2022

(Sd/-) **PRINCIPAL**

PARVATHANENI BRAHMAYYA SIDDHARTHA COLLEGE OF ARTS & SCIENCE

VIJAYAWADA-10, PH:(0866)2479928, e-mail:pbscpg@rediffmail.com

(An Autonomous College in the Jurisdiction of Krishna University & Approved by AICTE)
College with Potential for Excellence Awarded by the UGC
(Re-accredited at "Level A+" by the NAAC)

(Sponsored by: Siddhartha Academy of General & Technical Education, Vijayawada -10)

ADMISSION NOTIFICATION FOR 'B' CATEGORY SEATS (MBA & MCA)
(NON-MINORITY)

Applications are invited from eligible candidates for admission into MBA (18 Seats) and MCA (18 Seats) under **'B' category** for the academic year 2022-23.

Application forms can be obtained from the Principal office from **10.30 a.m. to 4.00 p.m.** and on all working days from **03-12-2022 to 05-12-2022.** Application forms can also be downloaded from the college website www.pbsiddhartha.ac.in. Application fee of Rs.500/- for downloaded applications is to be paid by cash or DD at the time of submission of filled-in application forms.

All filled-in application forms shall reach the Principal office on or before **05-12-2022 by 4.00 p.m.** Merit list will be displayed on college Notice Board and in website on **06-12-2022.** The selection and admission will be made as per the guidelines of APSCHE. The Tuition Fee Rs.70,000/- for MBA and Rs.70,000/- for MCA as prescribed by APHER & MC. In addition, processing fee is to be paid as prescribed by APSCHE.

Vijayawada,
Date: 02-12-2022

(Sd/-)
Secretary & Correspondent

తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.38 కోట్లు

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఏ కొండూరు మండలానికి కృష్ణా జలాలను పైప్లైన్ ద్వారా సరఫరా చేసి ప్రతి ఇంటికి కృష్ణా జలాలను తాగునీరుగా అందించనున్నట్లు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు శుక్రవారం మండలంలోని కుమ్మరి కుంట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూసీ ఈ ఈ డిఆర్ఎల్ ప్రసాద్ డి ఈ వి సత్యనారాయణ ఏ ఈ సిహెచ్ లక్ష్మీలతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఏ కొండూరు మండల ప్రాంతంలో తాగునీటి సమస్య ఉందని ఆ సమస్యకు ఈరోజు శాశ్వత పరిష్కారం లభించిందని ఆయన అన్నారు జలజీవన్ మిషన్ ద్వారా ఏ కొండూరు మండలానికి 38 కోట్లు మంజూరైనట్లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రభుత్వ ఉత్తర్వులు తీసుకువచ్చారని ఈ విషయాన్ని పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఈ ప్రాంతంలో కిడ్నీ వ్యాధి సమస్య గత ప్రభుత్వ హయాంలోనే తీవ్రంగా ఉండేదని అప్పటిలో ఆ ప్రభుత్వం కిడ్నీ బాధితుల సమస్యలను గాలికి వదిలేసిందని ఆయన ఆరోపించారు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డయాలసిస్ చేయించుకుంటున్న వారికి పదివేల రూపాయలు పెన్షన్ అందజేస్తున్నామని అత్యవసరంగా కృష్ణా జలాలను అందించే ఉద్దేశంతో గిరిజన తండాల్లో ట్యాంకర్లు ఏర్పాటు చేసి తాగునీటిని అందిస్తున్నామని ఆయన తెలిపారు ఈ ప్రాంతంలోని కిడ్నీ బాధితుల సమస్యలు పూర్తి అవగాహన ఉన్న జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు ఈ ప్రాంతానికి కృష్ణా జనాలు సరఫరా చేసే విషయంలో ఎంతో కృషి చేశారని ఆయన కలెక్టర్ ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లా వూరి గీతామహాలక్ష్మి ఏఎంసీ చైర్మన్ నాగి నర్సిరెడ్డి ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు మండల పార్టీ అధ్యక్షుడు జెడ్పిటిసి భూక్య గనియ గొల్లమందల పిఎసిఎస్ చైర్మన్ పాలెం ఆంజనేయులు నరెడ్ల వీరారెడ్డి మోర్ల సాంబశివరావు వైస్ ఎంపీపీ గుంటక శివారెడ్డి కంభంపాడు మాజీ సర్పంచ్ సతీష్ వజ్రాల బ్రహ్మారెడ్డి తుమ్మూరు వెంకటేశ్వర రెడ్డి రేపూడి తండా ఎంపీటీసీ కేస్యా నాయక్ ఎంపీడీవో నాగేశ్వరరావు ఏఈఓ రామచంద్రరావు అధికారులు పాల్గొన్నారు.

పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరువూరు: ఐక్య ఉపాధ్యాయ సంఘం అధ్వర్యంలో రూపొందించిన ఆధ్వర్యంలో ప్రచురించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ శుక్రవారం ఆవిష్కరించారు. స్థానిక యుటిఎఫ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో సంఘ జిల్లా గౌరవాధ్యక్షులు మచ్చా శ్రీనివాస్ పుస్తకాలను విడుదల చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర శాఖ10వ తరగతి విద్యార్థులకు అతి తక్కువ ధరలో, సులభంగా అర్థమయ్యేలా స్టడీ మెటీరియల్ ను ప్రచురించిందని, విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి గ్రేడ్ పాయింట్స్ సాధించాలని శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో సహాధ్యక్షురాలు డి అపర్ణ, కార్యవర్గ సభ్యురాలు ఇవి భరత కుమారి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వినయ్ కుమార్, వెంకటేశ్వర్లు, రాంబాబు, సుధాకర్, వెంకటస్వామి, బాజీ, శరత్, రామకృష్ణ., రమేష్ , కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం, పెనుగంచిప్రోలు, యన్.టి.ఆర్ జిల్లా

స్వల్పకాలిక-బహిరంగ వేలము ప్రకటన

R.C. No. A1/550/2019 Dt. 28.11.2019

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము, పెనుగంచిప్రోలు,యన్.టి.ఆర్ జిల్లా సందు ది.19.12.2022 నుండి 24.12.2022 వరకు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మండలి దీక్షా మాలాధారణ సందర్భముగా దేవస్థాన ప్రాంగణములో ది.17.12.2022 నుండి 26.12.2022 వరకు అనగా 10రోజులు మాలాధారణకు సంబంధించిన వస్తువులు విక్రయించుకొనుటకు తాత్కాలిక షాపులకు ది.10.12.2022న ఉదయం గం.11.00ని॥లకు దేవాలయ బేడామండపము నందు బహిరంగ వేలము నిర్వహించబడును.

వ.సంఖ్య	లైసెన్సు హక్కు వివరము	కాలపరిమితి	ప్రథమ ధరావత్తు
1	శ్రీ అమ్మవారి దేవస్థానము నందు మాలధారణ సందర్భముగా మాలాధారణకు సంబంధించిన వస్తువులు విక్రయించుకొనుటకు ఉత్తర భాగమున టెంపరరీ షాపుల నిర్వహణ.	ది. 17-12-2022 నుండి ది. 26-12-2022 వరకు (10 రోజులు)	5,000/-

ముఖ్య షరతులు :-

1. బహిరంగ వేలములో పాల్గొను పాటదారులు తప్పనిసరిగా హిందువులై ఉండవలెను.
2. హెచ్చు పాటదారుడు పాటముగిసిన వెంటనే హెచ్చుపాట మొత్తమును చెల్లించవలెను.
3. ఇతర వివరముల కొరకు కార్యాలయము పనివేళలలో సంప్రదించగలరు.

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము, పెనుగంచిప్రోలు నందు జరుగు పరోక్ష సేవలకు భక్తులు aptemples.ap.gov.in ను సందర్శించగలరు.

శ్రీ అమ్మవారి సేవలో
యన్.వి.యస్.యన్ మూర్తి
సంయుక్త కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి.

వైకల్యాన్ని ఎదిరించి..... సమాజ సేవలో తరించి

నేడు దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర -చల్లపల్లి : విద్యార్థులు సమాజంలో సేవాగుణం అలవర్చుకుంటే తమ జీవన గమ్యంలో ప్రజలతొ సత్సంసంబంధాలు ఏర్పడి విద్యార్థి భవిష్యత్తుకు బాటలుగా ఉపయోగపడతాయని నమ్ముతారు తగిరిశ సాంబశివరావు... చిన్నతనంలో రెండు కాళ్లకు పోలియో సోకినా అధైర్య పడకుండా తల్లిదండ్రులు, మిత్రుల తోడ్పాటుతో విద్యాభ్యాసాన్ని కొనసాగించి కాకినాడ పి జి కాలేజీలో ఎం ఏ ఇంగ్లీష్ పూర్తి చేశారు.స్థానిక ఎస్ఆర్వైఎస్పీ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా సేవలందించి పదవి విరమణ చేశారు. వైకల్యాన్ని ఎదిరించి సమాజ సేవలో తరిస్తున్నారు తగిరిశ సాంబశివరావు. సమాజసేవ చేయాలనే సంకల్పం ఉంటే అందుకు వైకల్యం అడ్డుకాదని నిరూపించుకున్నారు ఆయన. చల్లపల్లి ఎస్ఆర్ఎవైఎస్పీ జూనియర్ కాలేజీ అధ్యాపకుడుగా, ప్రిన్సిపల్ గా మూడు దశాబ్దాలు పాటు పనిచేసి విద్యార్థులకు విద్య భోధించటమే కాకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవలు అందిస్తున్నారు.

పేద విద్యార్థులకు సహాయం

కళాశాలలో అధ్యాపకుడుగా విధులు నిర్వహిస్తూ ఖాళీ సమయంలో పేద విద్యార్థులకు ట్యూషన్ చెప్పటం, ఫీజులు చెల్లించలేని పేద విద్యార్థులకు తానే ఫీజులు చెల్లించి దాతృత్వం చాటుకున్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా విద్యార్థుల్లో సేవాభావాన్ని కలిగించటంలో విజయం సాధించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం, ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించటం, అక్షరాశ్యత ప్రాముఖ్యత, పారిశుధ్యంపై అవగాహన కల్పించి ఆ దిశగా విద్యార్థులను చైతన్య పరిచి నాగార్జున యూనివర్సిటీ పరిధిలో 2008లో యూత్ ఫెస్టివల్ అవార్డు అందుకున్నారు.

లయన్స్ క్లబ్ ద్వారా సేవలు

లైన్స్ క్లబ్ సభ్యుడుగా చేరి కార్యదర్శిగా, అధ్యక్షుడుగా, జిల్లా చైర్మన్ గా పనిచేసి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఉచిత నేత్ర, దంత వైద్యశిబిరాలు, పశువైద్యశిరాలు, రక్త దాన శిబిరాలు నిర్వహించటంలో ప్రముఖ పాత్ర పోషించారు.

స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తగా సేవలు

గ్రామాన్ని స్వచ్ఛ సుందరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రముఖ వైద్యులు డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్ పద్మావతి దంపతులు తలపెట్టిన స్వచ్ఛ సుందర చల్ల పల్లి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ సేవకు వైకల్యం అడ్డు రాదని మరోసారి నిరూపించుకున్నారు. గ్రామాన్ని స్వచ్ఛ సుందర చల్లపల్లిగా చూడాలనే సంకల్పంతో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తగా తన ద్విచక్ర వాహనంతో ప్రయాణిస్తూ స్వచ్ఛ సుందర చల్లపల్లిపై అవగాహన కల్పిస్తూ తన వాహనంపై మైక్ ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు.

ఎస్ఆర్వైఎస్పీ పూర్వ విద్యార్థుల ప్రతినిధిగా సేవలు

ఎస్ఆర్వైఎస్పీ కళాశాల ప్రిన్సిపాల్ సేవలందించిన ఆయన విద్యనభ్య సించిన విద్యార్థులకు సేవ చేయాలనే సంకల్పంతో ఎస్ ఆర్ఎస్పీ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల అసోషియేషన్ ఏర్పాటులో సహకారం అందించి అసోయేషన్ ద్వారా దివ్యాంగ విద్యార్థులకు ట్రైకిళ్ళు ఉచితంగా అందించటం, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ బుక్స్ అందించటం, మరణించిన పూర్వ విద్యార్థుల కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేయటం చేస్తు తనదైన శైలిలో సామాజిక సమాజ సేవ చేయాలనే తపనతో ముందుకు సాగుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

రాష్ట్రం అభివృద్ధి పదంలో పయనిస్తుంది

విశాలాంధ్ర-చల్లపల్లి : సీఎం జగన్ సారద్యం లో రాష్ట్రం అభివృద్ధి పదంలో పయనిస్తుందని స్థానిక శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ పధకం ద్వారా మండల పరిధిలోని నిమ్మగడ్డ లో రూ.32.1 లక్షల తొ ఇంటింటికి కులాయి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ నిధులు రూ.14 కోట్లతో అవనిగడ్డ నియోజకవర్గంలో ఇంటింటికి కుళాయి కార్యక్రమం చేపట్టినట్లు సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. గ్రామ దేవత తుమ్మలమ్మ అమ్మవారి దేవాలయం సమీపంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. సీఎం జగన్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షులు వేమూరి గోవర్ధనరావు, సర్పంచులు మాతంగి రమ్య, వల్లూరు ఉమా, ఎంపీటీసీలు జంపాన అంకమ్మ, డొక్కు దేవేంద్రరావు, మాజీ సర్పంచు పరుచూరి వెంకటేశ్వరరావు, గ్రామ ప్రముఖులు మాతంగి దుర్గారావు, పార్టీ నాయకులు బొందలపాటి లక్ష్మి, గొరిపర్తి రమేష్, మోతుకూరి కొండలు, మాలెంపాటి వెంకటేశ్వరరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ భోగాది జగత్, పంచాయతీ ఈఓ పీ.రాంబాబు, వీఆర్వో పరిశే కిరణ్ పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని ప్రభుత్వ బాలుర వెనకబడిన తరగతుల వసతి గృహంలోని 69 మంది విద్యార్థులకు శుక్రవారం దుప్పట్లను,జంపకానాలను జడ్పిటిసి రాజులపాటి పార్వతి,ఎంపీపీ కొండేటి ఇందిరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో హాస్టల్ విద్యార్థులకు సైతం నాణ్యమైన మెనూ, పుస్తకాలు, యూనిఫారాలు, బూట్లు, టై లాంటి విద్యా కానుకలు అందజేస్తూ వారికి కూడా కార్పొరేట్ స్థాయిలో బోధన నిర్వహించడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.బి.సి.డబ్ల్యు.ఓ. కే గురవమ్మ, హాస్టల్ వెల్ఫేర్ అధికారి ఏ భాస్కరరావు, కూచిపూడి బీసీ బాలికల హాస్టల్ వెల్ఫేర్ అధికారిని ఆలియాబేగం తదితరులు పాల్గొన్నారు

బీసీల ఐక్యతకు కమిటీలు ఎంతో అవసరం

విశాలాంధ్ర-గుడివాడ : బిసిల ఐక్యతతో ఉంటే సమస్యల పరిష్కరం వెంటనే జరుగుతుందని అందుకోసం కమీటిలు ఎంతో అవసరమని బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దారం నరసింహారావు అన్నారు. శుక్రవారం స్థానిక అంజేయ ఫంక్షన్‌హాలలో నియోజకవర్గ అధ్యక్షుడు దారం నరసింహరవు, మహిళా అధ్యక్షురాలిగా కలవగుంట యశోధయామినిల అధ్యర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుకోల్లు వెంకటమల్లేశ్వరరావు, రాష్ట్రఉపాధ్యక్షులు ఆగస్తి ఆదివిష్ణు, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ సయ్యద్, జిల్లా కార్యదర్శి దివిలి అప్పలాచారి, యువజన అధ్యక్షులు పెద్ది కిషోర్‌ల సమక్షంలో బిసి సంఘం నూతన కారర్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రాలను అందజేశారు. ఉపాధ్యక్షులుగా నైనవరపు శేషుబాబు, నానుపాత్రుని సత్యనారయణ, కోటి నూకరాజు, మందాది శ్రీను, కొడాలి పూర్ణచంద్రరావు, దుర్గాప్రసాద్, బల్లా కొండయ్య, నీలాబసవనాగన్న, రెడ్డి రామ్‌సాగర్, టి.రమనకుమార్, జి.సూర్యనారయణమూర్తి, కార్యదర్శులుగా వి.శ్రీనివాసరావు, ఓంకార్, రాధకృష్ణ, చిన్నబాబు, యు.శ్రీదేవి, టి.శ్రీనివాసరావు, రాధకృష్ణాలు నియమితులైయారు.

గాంధీక్షేత్రాన్ని సందర్శంచిన గోపాలకృష్ణా

విశాలాంధ్ర-అవనిగడ్డ : గోపాలకృష్ణ గాంధీక్షేత్రాన్ని సందర్శించారు. గురజాడ అప్పారావు ముని మనవడు (మనరాలి భర్త) కోవ్వాలి గోపాలకృష్ణ శుక్రవారం గాంధీక్షేత్రాన్ని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌తో సందర్శించారు. గోపాకృష్ణ అమెరికాలోని టెక్సాస్‌లో క్యాన్సర్ సైటిస్ట్‌గా ఉంటూ కవితలు రాయడం ప్రవృత్తిగా ఎన్నుకున్నారన్నారు. ఈ సందర్భంగా మండలిని గాంధీక్షేత్రంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు అనేవి ఎటువంటి పతనావస్థకి చేరుస్తాయో ముందుగానే అవగాహనతో తెలుసుకొని సక్రమమైన మార్గంలో జీవించాలని నవజీవన్ బాల భవన్ సమన్వయ కార్యకర్త జె ఆంజనేయులు అన్నారు. నవజీవన్ బాల భవన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో అడవి నెక్కలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగంపై శుక్రవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చెడు వ్యసనాల ద్వారా ఎంతో మంది విద్యార్థులు వారి జీవితాలను పాడుచేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి జీవించాలని సూచించారు. మాదక ద్రవ్యాలతో జీవితంలో కొన్ని రోజులే జీవిస్తారని చెప్పారు. ఏ వ్యక్తి అయినా ఈ మత్తు పదార్థాలు తీసుకుంటే చివరికి చనిపోవాలిసిందే అని ఆ చావు కూడా భయంకరంగా శరీరంలో అన్ని అవయవాలు చచ్చుబడి పోయి సగం పాడైపోయి బ్రతికి ఉన్నశవం లాగా జీవత్సవంలా మిగిలిపోతారని వివరించారు. ఈ మత్తు పదార్థాల వ్యసనం నుండి బైటకు తీసుకురావడానికి డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణస్థితికి తీసుకురావచ్చున్నారు. ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడులో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసింది అని ఈ లాంటి సమస్యల తో ఉన్నవిద్యార్థులకు మరియు యువతకు విజయవాడ పెజ్జోనిపేట లో ఏర్పాటు చేసిన "సీతోడు మానసిక వికాస కేంద్రాన్ని" ఉచితంగా సంప్రదించవచ్చుని చెప్పారు. ఈ ఫోన్ నంబర్ 9490492020లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్ యండి వసంతకుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి విష్ణువర్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడూరు దేవాలయంలో విఘ్నేశ్వర పూజ

విశాలాంధ్ర-గంపలగూడెం : మేడూరు వీరాంజనేయ స్వామి వారి దేవాలయంలో 45వ హరే రామ నామ మహోత్సవంలో భాగంగా శుక్రవారం నాడు విఘ్నేశ్వర పూజ ఘనంగా నిర్వహించారు. పుణ్యాహవచనం, ఋత్వికరణం తదితర పూజా కార్యక్రమాలు ఆలయ అర్చక బృందం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల రామకృష్ణ, ఆలయ మేనేజర్ జె వెంకటేశ్వరరావు గారు పాల్గొన్నారు.

ఓటర్లు, రాజకీయ పార్టీలు సహకరించాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఓటర్ దేటాకు ఆధార్ అనుసంధానం నూరు శాతం పూర్తి చేసేలా ఓటర్లు, రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు కోరారు. భారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు ఈ ఏడాది ఆగస్టు 1వ తేది నుండి ఓటర్ దేటాకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ దేశమంతటా ప్రారంభమయిందన్నారు. జిల్లాలోని 7 అసంబ్లీ నియోజకవర్గాల్లో ఈ ప్రక్రియ జరుగుతుందని దీనిలో భాగంగా నవంబర్ 9వ తేదిన ప్రచురించిన మూసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 16,47,571 మంది ఓటర్లు నమోదు కాగా, వీరిలో 11,52,332 ఓటర్ల కార్డులకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ పూర్తి అయ్యిందన్నారు. ఇది ఇంకా పూర్తి చేయాల్సిన 30.14 శాతం ప్రక్రియను ఈనెల 31వ తేదిలోగా పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించినట్లు తెలిపారు. జిల్లాలోని తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో 80 శాతం పైగా పూర్తి కాగా, మైలవరం నియోజకవర్గంలో 70 శాతంగా ఉందన్నారు. విజయవాడ తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాల్లో 60 శాతం ఓటర్ దేటాకు ఆధార్ అనుసంధానం పూర్తి అయిందన్నారు. విజయవాడ నగరం కావడంతో బూత్‌లెవెల్ అధికారులు ఓటర్ల వద్దకు క్షేత్రస్థాయిలో వెళ్లినప్పుడు అందుబాటులో లేకపోవడం, వలసలు తదితర కారణాలతో ప్రక్రియ నెమ్మదిగా సాగుతుందన్నారు. నగరంలో ఓటర్ దేటాకు ఆధార్ అనుసంధానం వేగవంతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. ఓటర్ల దేటాకు ఆధార్ అనుసంధానం వల్ల కలిగే ప్రయోజనాలు వారికి వివరించే ప్రత్యేక ప్రచారం నిర్వహించి ఈ ప్రక్రియ వేగవంతం చేస్తున్నామన్నారు. ఓటర్ దేటాకు ఆధార్ అనుసంధానం అనంతరం ఓటరు ఆధార్ నెంబర్, సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. ఓటర్లు తమ ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధాన ప్రక్రియను ఎు.ఎు.అజంజూ.అఅ, ప్రత్యేక పోర్టల్స్, బూత్‌లెవల్ అధికారి ఇంటికి వచ్చినప్పుడు, సమీపంలోని పోలింగ్‌స్టేషన్‌లో ప్రత్యేకంగా నిర్వహించే అనుసంధాన కార్యక్రమం, ఓటరు స్వయంగా బూత్‌లెవల్ అధికారిని కలిసి ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం పూర్తి చేస్తుకోవాలని ఓటర్లు, రాజకీయ పార్టీలకు సూచించారు.

సచివాలయ ఉద్యోగులు పారదర్శకంగా పని చేయాలి : జేసీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : సచివాలయ ఉద్యోగులు పారదర్శకంగా పని చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ అధికారులను ఆదేశించారు. విజయవాడ రూరల్ మండలం రాయనపాడు, పైడూరుపాడు గ్రామ సచివాలయాలను జేసీ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయా సచివాలయాల్లోని అన్ని రకాల రిజిస్ట్రర్లను పరిశీలించారు. ముఖ్యంగా మూమెంట్ రిజిస్ట్రర్‌ను ప్రత్యేకంగా పరిశీలించి ప్రజలకు అందుబాటులో ఉండాలని జాయింట్ కలెక్టర్ ఉద్యోగులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు తమ అవసరాలకు అనుగుణంగా సచివాలయాలకు వస్తారని, ఉద్యోగులు పారదర్శకమైన సేవల ద్వారా వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా పనిచేయాలని, ప్రజా సమస్యలపై అర్జీలు తీసుకుని వాటిని సకాలంలో పరిష్కార దిశగా సంబంధిత అధికారులతో సంప్రదించి పరిష్కరించాలన్నారు. సచివాలయ పరిధిలో పారిశుధ్యం మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తొలుత ఖమ్మం జాతీయ రహదారికి అనుసంధానంగా నిర్మించే గ్రీన్‌ఫిల్డ్ రహదారుల నిమిత్తం పతిపాధించిన విజయవాడ రూరల్ మండలం రాయనపాడు, పైడూరుపాడు గ్రామాల స్థలాలను జెసి తనిఖీ చేశారు. ముందుగా ఏర్పాటు చేసిన ఆయా గ్రామాల్లోని స్థలాల కొలతల హద్దుల ప్లాగ్స్‌ను పరిశీలించి, స్థలాల ప్రాథమిక విలువలను సర్వే అధికారుల నుండి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ తహాశీల్దార్ శ్రీనివాస్ నాయక్, సర్వేయర్ ఏ.రమేష్, వీఆర్వో సత్యవతి, రమేష్ పాల్గొన్నారు.

అడ్డగోలుగా వృక్షాలు నరికే అధికారం ఎవరిచ్చారు

విశాలాంధ్ర-పెడన : వనం మనం ప్రతి ఒక్క వ్యక్తి ఒక మొక్కని నాటండి పర్యావరణహితం మొక్కల పెంపకం ఇది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేలకోట్లు ఖర్చుపెట్టి మొక్కలను నాటే కార్యక్రమాలను చేస్తున్నారు కానీ దానికి విరుద్ధంగా పట్టణంలో గల ఒక ప్రభుత్వ కళాశాలలో మహావృక్షాలుగా పెరిగి విద్యార్థులకు ఆహ్లాదాన్ని అందించే వృక్షాలను కేవలం తమ స్వార్థం కోసం ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నరికి అమ్మేసుకున్నారు అని బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు ఈ మేరకు ఆయన తన నివాసం లో గల టిడిపి పార్టీ ఆఫీసు నందు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో మహా వృక్షాలను ఎటువంటి అనుమతులు లేకుండా నరికివేసి వాటిని అమ్మేసుకున్న వైనం పట్టణ ప్రజల అందరిలో చర్చనియాంసమయింది మొక్కలు నాటవచ్చు కానీ అవి పెరిగి పెద్దవైన తర్వాత వాటిని నరికే అధికారం ఎవరికి లేదని , షాప్ క్రీడల పోటీలను పురస్కరించుకుని పట్టణంలోని బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని పెద్ద పెద్ద వృక్షాలను అడ్డగోలుగా నరికి వేశారు. బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల నందమూరి తారక రామారావు ఆశీస్సులతో బొడ్డు వంశీయులు 4 ఎకరాలు, సింగం వంశీయులు 22 సెంట్లు,ఒక ఎకరం కమిటీ వారు మొత్తం 5.24 సెంట్లు ప్రభుత్వం ఇవ్వటం జరిగింది.30 ఏళ్ల గతం కళాశాల ఆవరణలో నాటిన మొక్కలు నేడు పెద్దపెద్ద వృక్షాలుగా ఎదిగి నీడనిస్తున్నాయి. బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నరికిన వృక్షాలు అక్కడ ఏర్పాటు చేసిన క్రీడలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా ఎక్కడో ప్రక్కన ఉన్నాయని క్రీడాల పేరుతో వృక్షాలను తొలగించారని వాటిపైన మరోసారి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డు దీక్షనందుడు ఎర్ర రాజా తదితరులు పాల్గొన్నారు.

11న జిల్లా జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ సెలక్షన్ ట్రయల్స్

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈనెల 11వ తేదీన కృష్ణాజిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడూరులోని జెడ్పీహెచ్ఎస్‌లో జిల్లా జూనియర్ బాలబాలికల సెలక్షన్‌ట్రయల్స్ కమ్ చాంపియన్‌షిప్‌ను నిర్వహించనున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి వివివి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 1-1-2004 తర్వాత పుట్టిన వారు మాత్రమే పోటీలలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 11వ తేది ఉదయం రెండు పాస్‌పోర్టు సైజ్‌ఫోటోలతో సెలక్షన్స్‌కి హాజరుకావాలన్నారు.

జాతీయ రైఫిల్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో ఉమామహేష్‌కి కాంస్యం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ద నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (రాప్) ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి కేరళలో జరుగుతున్న జాతీయ రైఫిల్ షూటింగ్ చాంపియన్‌షిప్ పిస్టల్ విభాగ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు చెందిన యమ్. ఉమామహేష్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్సడ్ విభాగంలో అద్భుతమైన ప్రతిభ కనుబరచి కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. కాంస్య పతకం సాధించినందుకుగాను రాప్ ప్రెసిడెంట్ సలాలిత్ తొట్టెంపూడి, శెక్రటరీ రాజ్ కుమార్, ఇండియన్ అకాడమీస్ డైరెక్టర్ నాగిశెట్టి సుబ్రహ్మణ్యేశ్వర రావు, పలువురు అభినందించారు.

ఇదేం ఖర్మ రాష్ట్రానికి' గోడ పత్రికల విడుదల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : ఇదేం ఖర్మ పేరుతో రాష్ట్రంలో ఎదుర్కొంటున్న 10 ప్రధాన సమస్యలతో రూపొందించిన గోడపత్రికలు, క్యాలెండర్లను టీడీపీ నేతలు శుక్రవారం విడుదల చేశారు. పశ్చిమ నియోజవర్గ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుకాసి కిరణ్, ఎమ్ ఎస్ బేగ్, సారిపల్లి వెంకట రాధాకృష్ణ తదితరులు హాజరయ్యారు. అనంతరం పార్టీ కార్యాలయ ప్రాంతంలోని కొన్ని వ్యాపార సముదాయాలు గృహాల వద్దకు వెళ్ళి సమస్యలు సేకరించిన టీమ్ టిడిపి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. మైనార్టీ విభాగం నేత ఎమ్ ఎస్ బేగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న అరాచక శక్తులును ప్రారద్రోలాలని, ప్రజలు తమ సమస్యలను టిడిపి బృందం తమ ఇంటికి వచ్చినపుడు వివరంగా రాసి ఇవ్వాలని, ఫిర్యాదులపై టిడిపి పోరాటం చేస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో నారా చంద్రబాబు నాయుదు నాయకత్వంలో టిడిపి మరల అధికారంలోకి రావడం తధ్యమని అన్నారు. కార్యక్రమంలో ప్రసంగించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మీద ప్రజల పక్షాన టిడిపి చేస్తున్న పోరాటాలకు మద్దతు పలికేందుకు 92612 92612 నంబర్ కి మిస్ కాల్ చేయాలని కోరారు. అలాగే నియోజక వర్గ ప్రజలు తమ సమస్యలను టిడిపి కార్యాలయం వాట్స్ యాప్ నంబర్ 7799447185కు పంపాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రభుత్వ పరమైన జటిలమయిన సమస్యల మీద పోరాటం చేస్తామని, సమస్య మీది పోరాటం మాది అని, ఈ నెల 4వ తేదీ నుండి డివిజన్ వారీగా బూత్ వారీగా టిడిపి ప్రతినిధులు ఇంటింటికీ వచ్చి సమస్యలు సేకరిస్తారని ప్రజలు సహకరించాలని శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు రావూరి సత్యారాయణరావు, ఆళ్ళ మోహన రావు, బొడ్డుపల్లి శ్రీనివాస్, సురభి బాలు, షేక్ సుభాని, వద్దాది రమణ, దేవరకొండ చక్రవర్తి,ఈది నాగేశ్వరరావు, నీలం మనోజ్ బాబు, సందక సురేష్, బోగవల్లి నాగబాబు, పార్టీ డివిజన్ నాయకులు తాజ్నాథ్ శ్రీనివాస్ నాయక్ ,రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు, కర్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

రాష్టానికి ఇందేం కర్మ రా బాబు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు, జగ్గయ్యపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు మండలం లోని గుమ్మడిదూరు గ్రామంలోఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆదే శలమేరకు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పొన్నం బాలాజీ, పొన్నం కృష్ణారావు, రమేష్, పొందూరు శ్రీనివాసరావు మరియు నల్లపూనేని కొండ, అయిలపోగు వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

ఇదేం కర్మ రాష్టానికి : సౌమ్య

విశాలాంధ్ర- కంచికచర్ల : ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనలో ప్రజలు ఇదేం కర్మ రాష్ట్రానికి అని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శుక్రవారం గొట్టుముక్కల గ్రామం లో టిడిపినాయకులు, కార్యకర్తలతో కలిసి ఇదేమి కర్మ రాష్ట్రానికి పోస్టర్లను పంచుతూ సౌమ్య వైసిపి పాలన లో చేస్తున్న ఆగడాలను ప్రతి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కసారి ఒక్కసారి అంటూ ఓట్లు దండుకొని, గెలిచిన తర్వాత ప్రజలను నెట్టేట ముంచారన్నారు. రాష్ట్రంలో నిత్యావసర ధరల పెరగటం వలన పేద మధ్య తరగతి కుటుంబాల వారు మనుగడ సాగించడం చాలా కష్టతరంగా మారింది అని యద్దవా చేశారు. ఇలాంటి అరాచక ప్రభుత్వ పాలన మన రాష్ట్రంలో కావాలా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జగన్ పాలనలో విసిగిపోయిన ప్రజలు రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ఎదురు చూస్తున్నారనీ, ఎన్నికలలో టిడిపికి పట్టం కట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కోగంటిబాబు, గొట్టుముక్కల గ్రామ సర్పంచ్ రాజకుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్, టిడిపి నాయకులు బండ్లమూడి గోవర్ధన్ రావు, చాగంటి సీతారామయ్య, గొర్రెపాటి శ్రీనివాసరావు, గోగినేని శ్రీనివాసరావు, కంచే రమేష్, బేతపూడి కృష్ణ దేశం నాయకులు పాల్గొన్నారు.

మన రాష్టానికి ఇదేం ఖర్మ రా - కాగిత. కృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర-గూడూరు: పెడన నియోజక గూడూరు మండలం లో శుక్రవారం, జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేర,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రోగ్రామ్ లో భాగంగా ముందుగా ఐదుగుళ్ళపల్లి గ్రామంలో వినాయక గుడి,రాములవారి గుడిలో లోపూజా కార్యక్రమం నిర్వహించి నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి కాగిత. కృష్ణప్రసాద్ తదుపరి తెలుగుదేశం పార్టీ జెండా ఏగురవేసి నారు..రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ప్రోగ్రామ్ గూడూరు మండలం లో ఐదుగుళ్ళపల్లి,పోలవరం , కంచాకొడురు గ్రామాలలో ఇంట్టింట్టికి వెళ్లి వారియొక్క వివరాలను,వారు పడే ఇబ్బందులను తెలుసుకుని నేను మీ వెంట వుంటాను.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది .మన నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారు .మీరు నన్ను దృష్టిలో పెట్టుకొని తెలుగు దేశం పార్టీ కి ఓటు వేసి తెలుగుదేశం పార్టీ నీ గెలిపించి,ఈ రాష్ట్ర మునకు పట్టిన ఖర్మ ను వదిలించి ..ఈ సైకో జగన్ ను పారద్రోలి సైకిల్ గుర్తుకు ఓటు వేద్దం అని కాగిత కృష్ణప్రసాద్ చెప్పడం జరిగింది....ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోతన లక్ష్మి నరసింహ స్వామీ,ప్రధాన కార్యదర్శి శిరివెళ్ళ శ్రీనివాసు,రాష్ట్ర %ంఎ ఎవశ్రీశ్రీ% కార్య దర్శి గోపి నాగబాబు,రాష్ట్ర యూత్ కార్యదర్శి నూర్ బెగ్,క్లస్టర్స్ సాయిన సోమయ్య,బాసంసెట్టి శ్రీనువాసు,బొర్రా శ్రీను, బూతు కన్వీనర్లు,ఎక్స్ ఎంపీపీ కాసగాని శ్రీను,కృత్తివేన్ను మండల పార్టీ అధ్యక్షుడు ఒడుగు తులసీరావు, బంటుమిల్లి పార్టీ అధ్యక్షుడు వీరబాబు,రూరల్ మండలం అధ్యక్షుడు వీరప్రాసద్, పెడన జెడ్పీటీసీ వెంకట నగేష్,పోలవరం కారుపర్తి మల్లి,పోతుల రాము,కట్టా మునేస్వరారావు,పార్లమెంట్ బిసి సెల్ ఉపాధ్యక్షులు బోల్లా రాజేష్,మ టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.